# మధురక్షణం

శ్రీసుభా

లేడీ డాక్టర్ సుహాసిని పరీక్ష పూర్తి చేసింది. ఇందిర బెడ్‌మీద నుంచి లేచి హాల్లోకి వెళ్లి కూర్చుంది. యిందిరకు మనసులో ఆందోళన తెరలు తెరలుగా పుడుతూ వుంది. బాధ ఫౌంటెన్‌లో నీరులా వుబుకుతోంది. చుట్టూ పేషెంట్స్ వుండడం చూసి ఓ సెకి తల వాల్చుకుని, ఎడంచేత్తో నుదుట రాసుకుని బాధని ప్రదర్శించింది. అరగంటలో హాల్ పేషెంట్స్ అందరూ వెళ్ళిపోయారు.

ఇందిర కన్‌సల్‌టింగ్ రూమ్‌లో వెళ్లింది... సుహాసిని ఇందిర మొహంలోకి చూస్తూ, "ఇదేమిటి ఇలా చేశావ్ చదువుకున్నదానివి...ఆ మాత్రం జాగ్రత్త తెలియదా...తెలిసేటలాని..." అంది మందలింపుగా.

"యిలా అవుతుందనుకోలేదు."

సుహాసిని ఏదో అనబోయింది

"అది కాదు సుహాసినీ...ఆడు నన్ను పెళ్ళి చేసుకుంటానన్నాడు. అని పట్టుమీదే ఎర్‌లీ యబార్షన్‌కి రాలేదు. పది రోజుల క్రితం రిజిష్ట్రారాఫీస్‌లో నోటీసు కూడా చ్చాం....కాని జరిగింది మోసం కాదు...... వంచ కాదు .... దగా కూడా కాదు ద్రోహం."

యిందిర మొహంలో చీకటి మేఘాలు.... ఆ పైన కన్నీటి వర్షం...యిందిర కన్నీరు తుడుచుకుని జరిగింది గుర్తు చేసుకుంటూ చెప్పింది...రాజుతో ప్రేమలో పక్షం...ఆ పైన స్నేహం, స్నేహం విడదీయలే అనుబంధం కావడం...కానీ రాజు పది రోజుల వాడు ఆ ఊరి నుంచి పరారీ అయ్యాడు. ఎందుకు వెళ్ళిందీ ఎక్కడికి వెళ్ళిందీ కూడా యిందికు తెలియదు. ఏ వార్తా కూడా లేదు.

"చాలా ఘోరం జరిగిందన్న మాట !"

"ఆతగాడు చాలా నమ్మకంగా ప్రవర్తించాడు. ఇదంతా నా దురదృష్టం. నేను నీ దగ్గరకి ఎందుకొచ్చానో తెలుసా" ఇండిర గి అంది.

"ఇంత వరకు నేను మా అన్నయ్య దగ్గర వుండి ఉద్యోగం చేసుకుంటున్నాను. చెల్లాయి కూడా వుంది. నా గురించి తెలిసిన వాళ్లు ఏం అనుకుంటున్నారన్నదికాదు నాబాధ తెలియనివాళ్లు అనుకున్నవన్నీ పట్టించుకుని అన్నయ్యా, వదినా చిర్రు బుర్రు లాడ్డం నాకు అదోల వుంది. నేను మోసపోయాను. కానీ నేనెవర్నీ మోసగించలేదే! కొన్ని రోజుల్లో నేను అన్‌టచ్‌బుల్‌గా మారిపోయాను – ఆశ్చర్యం ? ఈ పరిస్థితుల్లో నేను ఆ యింట్లోంచి బయటపడ్డం ఎలాగా అని చూస్తున్నాను. పైగా ఉమెన్స్ హాస్టల్‌లో కూడా నాకు ప్రవేశం దొరకదు."

"ఎందుకని?"

"ఆ సంస్థకి కొన్ని పరిమితులున్నాయి. మనిషి చరిత్ర వాళ్ళకంతగా పట్టదు.. మనిషి ప్రవర్తనే వాళ్ళకి ముఖ్యం.."

"మరేం చేద్దామనుకుంటున్నావు?"

"మరో దారి లేదు.. అబార్షన్ చెయ్యి.."

"యిప్పుడా? ఫిఫ్త్ మన్త్‌లోనా.. పైగా చాలా వీక్‌గా వున్నావ్."

"ఆపరేషన్‌కి తట్టుకోలేనంత వీక్‌గా వున్నానా?"

"సారీ, యిందిరా.."

"ఫర్వాలేదు.."

"ఏం భయంగా వుందా ?"

"దేనికి భయం సుహాసినీ.. ఆడపిల్లని ప్రేమించి, పెళ్ళి అనేసరికి పారిపోవడానికి చూసే మగవాడికి లేని భయం నాకు దేనికి.. జీవితం ఎలానూ గాడి తప్పింది.. కనీసం తల్లిగా నైనా ఆనందపడతానేమో.."

"నువ్వు మానసికంగా దెబ్బతిన్నావ్.. దాంతో బాడీలో వీక్‌వెన్ బాగా వుంది. బ్లడ్‌ప్రెషర్ కూడా నార్మల్‌గా లేదు. ఈ స్థితిలో ఆపరేషన్ వద్దన్నది అందుకే."

"సరే.... కానీయ్—"

"అయితే మరేం చేస్తాన్...."

"చేసేదేం వుంది. ఆంధ్ర మహిళామండలి వాళ్ళని కన్‌సల్ట్ చేస్తాను. ఇంకా ప్రయివేటు సంస్థలు కూడా ఒకటి రెండు వున్నాయి. అక్కడికి మకాం మార్చేస్తాను."

సుహాసిని యిందిర కళ్ళలోకి చూస్తూనే వుంది. చటుక్కున ఆమె కెందుకో ఓ విధమైన జాలి లాంటిది పుట్టింది.

"ఇందిరా....అక్కడా యిక్కడా దేనికి. డెలివరీ అయ్యేవరకూ మా యింట్లో వుండు...మా ఇంట్లో మా అమ్మ తప్ప ఎవరూ లేరు, ఆఫీసు నుంచి హాస్పటల్‌కి వచ్చేయ్....నాకు తోడుగా వుంటావు..నీకూ కొంత రిలీఫ్‌గా వుంటుంది....ఏమంటావ్?"

"మీ యింట్లోనా?"

"యిందిరా మనం పదేళ్ళు కలిసి చదువుకున్నాం...ఆ తర్వాత మన దారులు వేరయ్యాయి. యింత కాలానికి మళ్ళీ కలిశాం. నా చిన్నప్పటి స్నేహితురాలికి సహాయం చేయగల్గడం నాకు ఆనందం. సహాయం చెయ్యాలంటే యిన్నేళ్ళ స్నేహం వుండాలనీ, యింత చేటు ఆప్యాయత వుండి వుండాలనీ ఎక్కడా సిద్ధాంతం లేదు. భుజాలు కలుపుకునీ, ఒకే కంచంలో తినేవాళ్ళే స్నేహితులూ లేకపోతే లేదూ అంటే నేను ఒప్పుకోను. ఈ వేళ నీకు ఆపద వచ్చింది. నీకోసం నేనున్నాను, సరేనా...."

యిందిర మాట్లాడలేదు.

"ఏం? యింకా అనుమానం తీరలేదా?"

"నీ ఆదరణ చూస్తూంటే మాటలు రావడం లేదే" అంది యిందిర తల వంచుకుని.

అందుకోసమే చిన్నగా "థాంక్స్" అనే మాట నేర్పాడు యింగ్లీషు వాడు మనకి.

"నిజమే, థాంక్స్..." అంది నవ్వుతు యిందిర.

"లే..మన హాస్పిటల్ అంతా చూపిస్తాను...ఆ తర్వాత యింటికి పోదాం..."

యిందిర లేచి సుహాసిని వెనకే వెళ్ళింది. సుహాసిని యిందిరకి హాస్పిటల్ అంతా చూపించింది.. యిద్దరూ ప్రతీ గదీ తిరిగి కన్‌సల్‌టింగ్ రూమ్‌కి తిరిగొచ్చారు.

అప్పుడే బయట నుంచి యిద్దరు వ్యక్తుల వచ్చారు.

"హలో డాక్టర్" అంది సుహాసిని అందులో ఒకతణ్ణి చూసి...మరొకతను దూరంగా వున్న కుర్చీలో కూర్చున్నాడు.

సుహాసిని యిందిరని చూపించి "ఈమె నా చిన్నప్పటి క్లాస్‌మేట్. యిక్కడే ఉద్యోగం చేస్తోంది" అని యిందిరతో "ఈయన డాక్టర్ మోహనరావు. చిల్డ్రన్స్ స్పెషలిస్ట్. మన మిత్ర నర్సింగ్‌హోమ్‌కి ఎస్పెట్.రాత్రుళ్లు ఈ హాస్పిటల్ ఈయన ఆధ్వర్యంలో నిత్య సేవలు చేస్తూ వుంటుంది." అంటూ పరిచయం చేసింది.

"బై ది బై...మోహన్...మా యిందిర సాయంత్రం ఓ గంటా రెండు గంటలు మన నర్సింగ్ హోమ్‌లో పని చేస్తుంది. ఆనరరీ పోస్ట్...అంటే మన వెనకే తిరగడం.,."

"మంచిది.."

"ఆయన కాంపౌండర్ లక్ష్మణ్‌గారు..."

అలా యిందిర-మాట్లాడుతూన్న సుహాసిని చూస్తూనే వుంది.

○ ○ ○

యిందిర యిప్పుడు కొంత బాధని మర్చిపోగలుగుతోంది. పది గంటల నుంచి ఐదు వరకు ఆఫీసు. తర్వాత మిత్రా నర్సింగ్ హోమ్‌లో డ్యూటీ.

బేండేజ్‌లు కట్టడం, టెంపరేచర్ చూస్తూ

పేషెంట్స్‌తో కబుర్లు యి ప్పేరకు అంతా కొత్తగా వుంది. అందరూ బాధపడు ూ వుంటారు. ఆ బాధ తాత్కాలికం అని గుర్తు చేయడం కర్తవ్యంగా వుంటుంది. తను జీవితంలో చేయూత కరువయిన మనిషి.. కానీ ఎందరికో చేయూతనిచ్చి మను షులుగా నిలబెట్టడం... సేవ తో వుండే సంతృప్తి సేవ చేసే వాళ్ళకే తెలుస్తు ని. ఆ సేవకు ప్రేమ కూడా తోడైతే అటువంటి మనుషులే మహానుభావు లవుతారు. కళలూ, సాహిత్యం, లాగే సేవాధర్మం కూడా మనల్తెక్కించే ప్రక్రియే.

○ ○ ○

అన్నగారికి వంట్లో బా ాగుండలేదని కబురొస్తే సుహాసిని తల్లిని తీసుకుని బెంగుళూరు వెళ్లింది. యింటి బాధ్యత యిందిర ీద పడింది.

"నీ కెలాగూ ఎనిమిదో నెల వస్తోంది. రెస్ట్ తీసుకున్నట్టుగా వుంటుం . మెటర్నిటీ లీవు పెట్టెయ్" అంది సుహాసిని యిందిరకు సలహా చెబుతూ.

"సరే."

యిందిర వండుకుని ి నడం, కాసేపు రెస్టు తీసుకోవటం, ఏవన్నా పుస్తకాలు చదవడం మరీ తోచకపోతే నర్సింగ్ హోమ్‌కి వెళ్లడం చేస్తోంది.

ఆ వేళ హాస్పిటల్ డ్యూటీ మోహనరావుది. యిందిర హాస్పిటల్‌కి వె ళ్ళేసరికి మోహనరావు ఎదురొచ్చాడు.

"ఏమిటిది ... యిప్పుడ కన్పిస్తున్నారు." ఆశ్చర్యంగా అడిగాడు.

యిందిర జరిగింది చెప్ి ంది.

"అయితే సుహాసినికి ీరు రిలీవర్‌గా మారా రన్నమాట..."

"సుహాసిని డాక్టర్...క ోసం నేను క్వాలిఫైడ్ నర్స్‌ని కూడా కాను..."

"సుహాసినికి మీ మీద ం ందంత నమ్మకం"

"అది నా అదృష్టం" యిందిర లోపలికి వెళ్లింది.

మోహనరావు యిందిర ప్పే చూస్తున్నాడు. అతనికి సుహాసిని యి ందిర చరిత్ర అంతా చెప్పింది. మోహనరావు మొ ట ఆశ్చర్యపోయాడు. ఆ పైన భయం వేసింది ఎ ినికే తెలియకుండా...

అతని భయానికి కా రణం వెంటనే అతనికి తన సంసారం, గతి న రోజులూ గుర్తు రావడమే! ఆ జ్ఞాపకం ఎ ినికి వెన్నులో వేడి మంటలు రేపినట్లయింది!

పదేళ్ళ క్రితం అతని చెల్లెలు.. అవును.. పెళ్ళి కాకుండా ప్రేమలో పడి . తల్లీ, తండ్రీ బెదిరించారు. మోహనరావు కూడా చెల్లెల్ని నానా రకాలుగా తిట్టి కొట్టినంత ని చేశాడు. ప్రేమిం చిన వాడి పేరు చెప్పవ ి వేధించారు. తీరా ఆ అమ్మాయి పేరు ప్పిన తర్వాత తల్లి



దండ్రులు ఆ సంబంధానికి ఒప్పుకోలేదు. ఆమె ాల తప్పానని మొత్తుకున్నా వినలేదు. గర్భ స్రావానికి ప్రయత్నించారు. బలవంతంగా - పట్టుగా... ఆ దారుణ ప్రక్రియలో ఆమె చని ోయింది.. దాన్ని సహజమైన చావుగా చిత్రించ ానికి యింట్లో వాళ్ళతో పాటు మోహనరావు ాడా విశ్వ ప్రయత్నం చేశాడు. తల్లిదండ్రు ంతో పాటు అతను కూడా పరోక్షంగా పాతరాతి యుగం మనిషిలా మారిపోయాడు.

ఆడపిల్ల పెళ్ళి కాకుండా ప్రేమించడం చేయ ూడదు, ప్రేమించినా గర్భవతి కాకూడదు. ఒకవేళ గర్భవతి అయితే బ్రతక కూడదనే సిద్ధాం ాన్ని మందితో పాటు మోహన రావు కూడా నమ్మాడు. ఆనాడు! చదువు, సంస్కారం, జ్ఞానం, యివన్నీ సాంప్రదాయపు గడపదాటి ధి మొహం చూడకపోవడం అవమానకరం అనే షయం చదువుల్లో మెట్లు ఎక్కుతూంటే గానీ, డాక్టరుగా మారిన తర్వాత గానీ మోహనరావుకి ెలిసిరాలేదు.

అయిన వాళ్ళని కొంత మందిని బలి తీసు ున్న తర్వాత గానీ సంఘం కట్లు నలుముకుని సజావయిన దారిన పడదేమో !!

ఈ రోజు యిందిరగుండె నిబ్బరంతో బ్రతుకు తోంది.

బ్రతకనిస్తే చెల్లెలు కూడా అదే ండె నిబ్బరంలో బ్రతికేదేమో ...

యిందిరని సుహాసిని ధైర్యంగా అ ంది. రక్షణ యిచ్చింది...దీనివల్ల సుహాసినికి ానీ, మరెవరికిగానీ పీసమెత్తు తలవంపులు, ఎ ునం జరిగినట్టు దాఖలాలు లేవు...సూర్యుడు ప్పనే ఉదయిస్తున్నాడు...చుక్కలు రాత్రు ఁడు స్తూనే వున్నాయి.

రెండు నెలలుగా మోహనరావు ి రని చూస్తున్నాడు. ఆమెని చూస్తే హృదయం ాంతి పొందినట్టు అనుభూతి కల్గుతోంది... తో మాట్లాడితే ఏదో ఆవేశం ..మాట్లా పోతే వేదన...తన బాధ, ఆత్మత, ఆరాటం ందిర ముందు విప్పి చెప్పే రోజుకోసం అతను ఎదురు చూస్తూనే వున్నాడు.

ఆ అవకాశం దొరికినట్టయ్యింది హన రావుకి.

యిందిర పేషెంట్స్‌ని చూసి ంచి మోహనరావు కూర్చున్న గదిలోకి వచ్చి

"కూర్చోండి, మీరంత రెస్ట్‌లెస్‌గా గడం మంచిది కాదు.."

"నేనేం శ్రమపడలేదు—"




కాసేపు మౌనం అలుముకుంది గదిలో! దాన్ని మోహనరావు ఛేదించాడు.

"మీ భవిష్యత్ కార్యక్రమం, ఏమిటీ? అని.

"అంటే..."

"అంటే....డెలివరీ అయినతర్వాత...

"ఉద్యోగం వుండనే వుంది..."

"నా ఉద్దేశం, బేబీనేం చేస్తారు, అని ..."

కాసేపు యిందిర మాట్లాడలేదు.

"కొద్ది కాలం సుహాసిని అమ్మగారు పెంచుతామన్నారు."

"నిజంగానా..."

ఆవిడ ఆ మాట అంటే నేనూ నమ్మలేదు. కానీ ఆవిడ నా దగ్గర మాట తీసుకుంది."

"అది సరే...మీ భవిష్యత్తు."

యిందిర మోహనరావు వైపోసారి చూసి "నా భవిష్యత్తు అంటే...నాకేం లేదు...కనడం ఉద్యోగం చేయడం, అంత వరకే...అనేసింది.

"యిందిరాజీ...మీ చరిత్రంతా నాకు సుహాసిని చెప్పింది."

"తప్పేంలేదు, మంచిపనే చేసింది సుహాసిని."

"మీకు జరిగిన ఘోరం మా యింట్లో మా చెల్లెలికీ జరిగింది..." అంటూ అంత చెప్పి "అప్పటికీ మేం అంతవరకే ఎదిగాం. అది మా దురదృష్టం. అప్పటో నీతికి చట్టా లుండేవి! ప్రేమించడమే నేరం అయిన రోజుల్లో కన్య గర్భవతి అవడం మరింత ఘోరంగా కనపడేది... కానీ ఈ వేళ చూస్తే మనం చాలా ఎదిగాం అన్పిస్తోంది.. స్వేచ్ఛ, సంఘంలో మార్పులూ తెలియకుండానే వచ్చాయి. కానీ ఈ మార్పుల వెనక కూడా మరిన్ని ఘోరాలు దాక్కుని త్రాచుల్లా బుసలు కొడుతూనే వున్నాయి. ప్రతీ యిల్లూ సమస్యల పుట్టగా తయారయింది. కట్నాలు పోసి పెళ్ళి చేయలేని తండ్రిని చూసి ఆడపిల్ల విరక్తి పెంచుకుంటూంటే, ఆమె విరక్తిని అసరాగా తీసుకుని మగవాడు ఆమెని వీధిలోకి లాగి అవమానిస్తున్నాడు...ప్రేమ స్వేచ్ఛందంగా ఎదగకుండా పిచ్చి వేషం తన్నుకుంటోంది. ఫలితంగా ఆడపిల్లలు యిటు యింట్లోనూ, అటు సంఘంలోనూ కత్తి మీద సాము చేయవల్సి వస్తోంది."

"అవును."

"యిప్పుడు మీగురించి మాట్లాడుతున్నాను... మీరు నిర్మొహమాటంగా జవాబు చెప్పండి...మీ కిష్టం లేకపోతే నేనేం అనుకోను.

యిందిర వింటోంది.

మోహనరావు తన ఉద్దేశం చిన్న మాటల్లో పొందిగ్గా అందంగా ఆవేశంగా చెప్పాడు...ఆపైన కర్చీఫ్‌తో మొహం తుడుచుకుని. టేబిల్ మీద వున్న ఫ్లాస్క్ తెరిచి రెండు కప్పుల్లో కాఫీ పోసి, "తీసుకోండి...బీ పేషెన్స్..."

యిందిర కాఫీ కప్పు అందుకుంది. సాసర్ మీద కప్పు గమ్మత్తుగా చప్పుడు చేసింది. చేతి గాజులు తగిలి మరో రకం నాదం చేశాయి. తర్వాత..ఆమె మనసు గాలికి ఊగే చిరుమొగ్గలా వుంది. ఏనాడో నీరు యింకిన కళ్ళు - ఆత్రుతలో ఓలలాడుతున్నాయి. తను ఏకాకి కాదు...తల్లి కాబోతోంది. పుట్టిన బిడ్డని పెంచాల్సిన బాధ్యత తనమీద ఉంది. తనని ప్రేమించిన మనిషితో సంసారం చేయడం కష్టం కాదు-తనకి, దేవుడిలా పూజించచ్చు...కానీ ఎవరికో పుట్టిన బిడ్డకి తండ్రిగా ప్రవర్తించడం, మగవాడికి సాధ్యమవుతుందా? జీవితాంతం ప్రేమ యింకిపోకుండా మనసులో ద్వేషం, రాజుకోకుండా, బిడ్డని చేరదీయడం మోహనరావు చేయగలడా... కాసేపు ఆగి అంది యిందిర.

"మీరు ఆవేశంలో వున్నారు...ఈ విషయం సుహాసిని వచ్చిన తర్వాత మాట్లాడుకుందాం సరేనా..."

"నన్ను అనుమానిస్తున్నారా..."

"నామీదే నాకు బోలు అనుమానాలున్నాయి; మీకు తగిన భార్యగా బ్రతికే నేర్పు నాకుందో లేదో నేను తేల్చుకోవాలి గదా.." అంది చిన్నగా నవ్వి.

"మీరు పరోక్షంగా నన్ను హెచ్చరిస్తున్నారని నేను అనుకుంటే.." మోహనరావు వెంటనే అన్నాడు. యిందిర కళ్ళలోకి చూస్తూ.

యిందిర టేబుల్ మీద చేత్తో వ్రాస్తూ తన మనసులో ఉద్దేశం- పొడి మాటల్లో, వాక్య నిర్మాణం చేతకాని విద్యార్థినిలా, అనుభవం లేని వ్యాఖ్యాతలా తడబడుతూ చెప్పింది..

మోహనరావు అంతా విన్నాడు.

"మీ మనసుకు కష్టం కలిగించాననుకుంటాను."

"లేదు.. మగవాడి మనను సైకియాట్రిస్టులా ఎన్‌లైజ్ చేశారు చాలా నేర్పుగా."

"అది నా దురదృష్టం."

"దేవుడు వున్నాడో లేడో గాని — ఈ మనసుంది చూశారు పెద్ద ముళ్ళకంప.. దానిమీదే ఆశలూ, నిరాశలూ, అదృష్టాలూ, కన్నీళ్ళూ, ఆనందం, జ్ఞానం, అమాయకత్వం అన్నీ పుట్టి పెరుగుతాయి. మనకి అందులో ఏ ఒక్కటి కావాల్సి వచ్చినా, చుట్టూతా అన్నిటిని భరించాలి తప్పదు. విరాగి అయితే తప్ప! అందుకని .." ఆగిపోయాడు.

"నేను వెడతాను."

"వెళ్ళొస్తాను అనాలి."

ఇందిర- ఆ నవ్వు మోహనరావుకి ఆకాశంలో అప్సర సొంగనలు జారవిడిచిన మధు దరహాస చంద్రిక అనిపించింది..

యిందిర వెళ్ళిన తర్వాత దీర్ఘంగా ఆలోచిస్తూ కూర్చున్నాడు చాలాసేపు.

సుహాసిని బెంగుళూ౦ నుంచి తిరిగి వచ్చిన వారానికి ఇందిర డెలివరీ °సం హాస్పిటల్లో చేరింది. సుహాసినితో పాటు మో నరావు కూడా తరచు ఇందిరని పలకరించే వాడు ఏకాంతంలో నవ్వించ డానికి ప్రయత్నించేవాడు.

ఇందిరకు మాత్రం ఆ తా భయంగా అన్పించేది. నాలుగు నెలల నాటి జీవిత ఏనాటి చరిత్రగానో తోచేది. అలాగే జరుగుతున్న చరిత్ర కూడా నమ్మలేనిదిగా, ... యగా తోచేది. మిత్రా నర్సింగ్‌హోమ్, పేషె ... , తన ప్రవర్తనలో వచ్చిన మార్పు యివన్నీ ఎలా ఎందుకు జరిగాయో మననం చేస్తున్నా గజిబిజిగానే వుండేది. అలా ఆలోచిస్తుంటే ఆమెకి తను డెలివరీ కాకుండా చనిపోతానేమోననే భయం... వెంటనే తనకోసం సుహాసినీ, మోహనరావు, కష్టపడి తిరిగి ప్రాణం పోస్తుం.... పిచ్చి ఆలోచనలు... కళ్ళు చెమరుస్తాయి. తన కళ్ళలో కన్నీరు తనే తుడుచుకోటోన్నందుకు ఏకాకితనం మీద పుట్టెడు ద్వేషం, ద్వేషంతో ఉక్రోషం విచ్చిపగిలిన అద్దం అతుకులు వేసినట్టు చిన్న చిన్న ఆశల దీపాలు.

నిద్ర నుంచి మెలకువ వచ్చింది.

విపరీతమైన నెప్పితో ఓ రాత్రివేళ యిదిరకు మెలికలు తిరిగిపోవటం గుర్తు. చావుకి తను అతి దగ్గరగా చేయివాటు దూరానికి వెళ్లినట్టుగా వుంది ఇందిరకు.. లోపలి నుంచి మరో ప్రాణి హాహాకారాలు చేస్తూ విశ్వప్రవేశంకోసం ప్రయత్నించటం.. బయట జనం ప్రాణాలు ధారపోసి బాధని తరిమే ప్రయత్నం చేస్తున్నారు..

రెండు గంటలు శ్రమపడి ఇందిర మగ పిల్లవాణ్ణి కంది.. సుహాసిని ఏదో ఇంజక్షన్ యిచ్చి "నిద్రపో" అనడం మాత్రం ఇందిరకు తెలుసు..

నాల్గు గంటల తర్వాత ఇందిరకు మెలకువ వచ్చింది.. పక్కలో స్నానం చేయించిన పసిగుడ్డుని తీసుకువచ్చి పడుకోబెట్టింది సుహాసిని..

"బంగారు బాబులా వున్నాడే నీ బాబు" అంది.

"నీ ప్రేమ, అంతఃకరణ వాడ్ని అలా తయారు చేసి వుంటాయి" అంది. ఇందిర కళ్లల్లో నీరు తిరిగింది జివ్వున.

"ఛా... ఛా. ఏడ్వకు. నీ కన్నీరు చూసి వీడు ప్రపంచం అంటే అసహ్యించుకునేటట్టు చేయకు... నవ్వు...ఇందిర బలహీనంగా నవ్వింది నిశ్శబ్దంగా.

"రెస్ట్ తీసుకో" అంటూ సుహాసిని వెళ్ళేదల్లా ఆగి, "మోహనరావుకి ఆపరేషన్ జరిగింది...." అంది.

ఇందిర వులిక్కిపడి "ఏమయ్యింది ఆయనకి... ఏదైనా ఏక్సిడెంటా ?"

"ఏక్సిడెంట్ కాదు ఇందిరా" సుహాసిని సీరియస్‌గా అంది.

"మోహనరావు నాకంతా చెప్పాడు ఇందిరా. అతను చాలా మంచివాడు...నువ్వంటే అతనికి ప్రేమ ఒకటే అనుకున్నాను...తగని య... ..."

యిందిర ఆశ్చర్యంగా సుహాసిని మొహంలోకి చూసి తల వాల్చుకుంది.

"నిన్ననే అతను వేసక్టమీ ఆపరేషన్ చేయించుకున్నాడు యిందిరా..."

యిందిర కళ్లు విప్పి వింతగా చూసింది

"నీకు అర్థమయ్యిందనుకుంటాను. అతను ఈ పని ఎవరికోసం చేశాడో" అనేసి, చంటిపిల్లాడి బుగ్గ చిదిమి, "నీగురించిరా, రాస్కెల్, నీకోసం మీ నాన్న ఎంతపని చేశాడో, చూడు" అనేసి సుహాసిని బయటకు వెళ్లింది.

యిందిరకు మోహనరావు తొందరపడ్డాడేమో అన్పించింది మొదటిక్షణం...తన కోసమే మోహనరావు ఈపని చేసుంటాడని తట్టగానే వెర్రి ఆనందం పుట్టింది రెండోక్షణం...తన కోసం కాదు తనకి పుట్టిన బిడ్డకోసం అతనీ త్యాగం చేశాడని తోచగానే తెలియని సంతృప్తి కలిగింది మరుక్షణం...

కానీ—నాలుగైదు గదుల అవతల మోహనరావు ఏకాంతంలో తన గదిలో కూర్చుని, తెల్లకాగితం ముక్కలమీద 'ఇందిర' 'ఇందిర' అని వ్రాస్తూ తనని తను మైమరిచి వున్నాడని ఇందిర ఊహించలేకపోయింది...

*




